క్లుప్తంగా

నేడు ప్రత్యేక సమావేశం

కెరమెరి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉదయం 11గం టలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులతో పాటు ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

'యోగాసనాలు వేయించొద్దనడం సరికాదు'


మాట్లాడుతున్న యోగాచార్య అశోక్ ఆర్య

సిర్పూర్(టి): యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలతో పాటు యోగాపై అవగాహన కల్పించేందుకు ఎంపీడీవో రాజేశ్వర్ తనని ఆహ్వానించగా కొందరు స్థానిక రాజకీయ నాయకులు యోగాసనాలు వేయించొద్దనడం సరికాదని బుధవారం పతాంజలి యువభారత్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ యోగాచార్య అశోక్ ఆర్య అన్నారు. అధికారులపై రాజకీయ నాయ కులు ఒత్తిడి తెచ్చి యోగా తరగతులు జరగ కుండా అడ్డుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఎస్పీలో యువకుల చేరిక


బీఎస్పీలో చేరుతున్న యువకులు

సిర్పూర్(టి): మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన పలువురు యువకులు బీఎస్పీ మండల అధ్యక్షుడు భూపెల్లి ప్రసాద్ ఆధ్వర్యం లో పార్టీలో చేరారు. మండలకేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో బీఎస్పీ చేరికల కార్య క్రమం నిర్వహించారు. పార్టీలో చేరిన పలు వురు యువకులను పార్టీ కండువాలు కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

పంటల సాగులో మెలకువలు పాటించాలి

తిర్యాణి: రైతులు పంటల సాగులో మెలకువ లు పాటించి అధిక దిగుబడులను సాధిం చాలని ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి అన్నారు. బుధవారం మండలంలోని చింతపెల్లి రైతువే దికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహ కారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మండ్ల జగదీశ్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

కాగజ్‌నగర్‌టౌన్: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి పోలీసులు బాధితులకు బుధవారం అప్పగించారు. కాగజ్‌నగర్ మండలం ఈస్గాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుంగమడుగు గ్రామా నికి చెందిన కన్నవేణి వినోద్ ఇటీవల ఫోన్ పోగొట్టుకోవడంతో ఫిర్యాదు చేశారు. ఫోన్ ఐఎంఈఐ ఆధారంగా పోలీసులు ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. గన్నారం నివాసి సిండె శ్వేరరావు ఫోన్ పోగొట్టుకోగా నిమిషాల వ్యవధిలోనే బాధితుడికి ఫోన్‌ను అందించినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కానిస్టేబుల్ నయీం ఉన్నారు.

షీటీం సేవలపై అవగాహన

ఆసిఫాబాద్‌రూరల్: మహిళలకు షీటీం అండ గా ఉంటుందని షీటీం సభ్యురాలు సునీత అన్నారు. బుధవారం యోగా దినోత్సవం సం దర్భంగా జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమం దిర్ పాఠశాల విద్యార్థులకు షీటీంపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళలు లైంగిక వేధింపులు, హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. స్వప్న, శ్రీలత ఉన్నారు.

'రైతుబంధు' కోసం దరఖాస్తు చేసుకోవాలి

బెజ్జూర్: కొత్త పట్టా పాస్‌బుక్ కలిగిన మండల రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసు కోవాలని కుకుడా, బెజ్జూర్, బొట్సారంగపల్లి, సోమిని, క్లస్టర్ ఏఈవోలు మారుతి, మీన, రవితేజ, శ్రీధర్‌లు అన్నారు. కొత్త పట్టా పాస్‌బుక్ ఉన్న రైతులు రైతుబంధు కోసం పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌తో సంప్రదించాలని సూచించారు.
చింతలమానెపల్లి: కొత్త పట్టాపాసు పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రామక్రిష్ణ అన్నారు.


తాటిపల్లి వద్ద పెన్‌గంగ నది నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు

ఇసుకాసురులు..!

- అనుమతి లేకున్నా యథేచ్ఛగా రవాణా
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టించుకోని యంత్రాంగం

కౌటాల: మండలంలో ఇసుక దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. వాగులు, వంకలు, నదుల నుంచి పగలు, రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న అక్రమ దందాను అడ్డు కునే వారే కరువ య్యారు. ఇసుక అక్రమ ర వాణాతో ఓవైపు ప్రభుత్వ ఆదా యానికి గండిప డుతుండగా మ రోవైపు సహజ వ నరులు దెబ్బతిం టున్నాయి.

జోరుగా తరలింపు..
ఉమ్మడి కౌటాల మండలం లో ఇసుక అక్రమ రవాణా జోరు గా సాగుతోంది. తాటిపల్లి గ్రామ సమీపం లో గల పెన్‌గంగ నది, ముత్తంపేట వాగు, భూరెప ల్లి, డబ్బా వాగుల నుంచి ఇసుక పెద్దఎత్తున తర లుతోంది. ఇక్కడి నుంచి ప్రతీరోజు 30 నుంచి 50 ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారంటే ఏ మేరకు రవాణా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను దూరాన్ని బట్టి రూ.1200 నుంచి రూ.1500 వరకు విక్రయిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు..
ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చూసీచూడ నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోప ణలు ఉన్నాయి. అప్పుడ ప్పుడు తనిఖీలు చేస్తూ ట్రాక్టర్లకు నామమా త్రంగా జరిమానా విధించి వదిలేస్తు న్నారు. దీంతో అక్రమంగా ఇసుక రవాణా చేసే వారు ఇష్టా రాజ్యంగా వ్యవహ రిస్తున్నారు. ట్రాక్టర్ల రాకపోకలతో రోడ్లు అధ్వానంగా మారుతుం డగా, డ్రైవర్ల అతివేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు సం భవిస్తున్నాయి. అధికారులు స్పందించి ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

నిబంధనలకు నీళ్లు..
నదులు, వాగులు, ఒర్రెల నుంచి ఇసుక తరలించాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. గృహ నిర్మాణానికి ఇసుక అవసరం ఉంటే ఇంజినీరింగ్ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం పొంది, తహసీల్దార్ కార్యా లయంలో అందజేయాల్సి ఉంటుంది. రెవెన్యూ సిబ్బంది విచా రణ జరిపి ఎంతమేరకు ఇసుక అవసరం ఉందో గుర్తించి అనుమ తినిస్తారు. ప్రభుత్వ అభివృద్ధి ప థకాలకు స్థానిక వాగుల నుంచి ఇసుక తవ్వుకునేందుకు కూడా అనుమతులు ఉండాల్సిందే. కానీ నిబంధనలు గాలికి వదిలేసి ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఆలయం కోతకు గురవుతోంది..



తాటిపల్లి గ్రామ సమీపం లోని పెన్‌గంగ నది నుంచి నిత్యం ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక తర లించడానికి నదిలోనే తాత్కాలికంగా రోడ్డు వేస్తు న్నారు. వందల ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండ డంతో నదిలో పెద్ద గుంతలు ఏర్పడుతు న్నాయి. నది మధ్యలో ఉన్న హనుమాన్ మందిర్ ఏటా కొంత కోతకు గురవుతోంది.
– ఏ.దత్తు, ఆలయ చైర్మన్, తాటిపల్లి

అనుమతి లేకుంటే చర్యలు



నదులు, వాగుల నుంచి ఇసుక తరలించడానికి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. ఇసుక అవస రమున్న వారు ప్రభుత్వా నికి చలానా కట్టాలి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమం గా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకుం టాం. జరిమానా విధించినా మళ్లీ పట్టుబడితే కఠినంగా వ్యవహరిస్తాం.
– సాయన్న, తహసీల్దార్

కళాశాలలో వసతుల పరిశీలన

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వసతులను బుధవారం ఆసిఫాబాద్ సీనియర్ సివిల్‌జడ్జి యువరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని మరు గుదొడ్లను పరిశీలించారు. కళాశాలలో అటెండర్ లేకుంటే ప్రైవేటు వ్యక్తిని నియమించుకోవాల న్నారు. విద్యార్థులకు ఫోక్సో, తదితర చట్టాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆయన వెం ట కళాశాల సిబ్బంది ఉన్నారు.

కౌటాలలో..
కౌటాల: కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా సీనియర్ సివిల్ జడ్జి యువరాజు బుధవారం పరిశీలించారు. ఆయన కళాశాలలోని మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. రాష్ట్ర హైకోర్టు ఆదే శాల మేరకు కళాశాలలో వసతులు పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్సై దేవాసింగ్, అధ్యా పకులు ఉన్నారు.


మరుగుదొడ్లు పరిశీలిస్తున్న జడ్జి యువరాజు

పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూజీఎంగా పని చేస్తున్న కేహెచ్‌ఎన్ గుప్తాకు రీజియన్ సేఫ్టీ జీఎంగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేయటంతో బుధవారం ఏరియా అధికారులు ఆయనను ఘనంగా సన్మానిం చారు. గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జీఎం దేవేందర్‌తో పాటు విభాగాల ఉన్నతాధికారులు గుప్తాను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. పీవో ఉమాకాంత్, ఏజీఎం తిరుమల్‌రావు, డీవైసీఎంవో శౌరీ, డీజీఎంలు సతీష్‌బాబు, రామారావు, ఉజ్వల్‌కుమార్ బెహారా, సర్వే అధికారి చంద్రశేఖర్, పర్సనల్‌మేనేజర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

సన్మానించిన కార్మిక సంఘాలు..
కేహెచ్‌ఎన్ గుప్తాను బుధవారం ఏరియాలోని టీబీజీకేఎస్, ఏఐటీయూసీ నాయకులు వేర్వేరుగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.


గుప్తాను సన్మానిస్తున్న జీఎం దేవేందర్

ఘనంగా జయశంకర్ వర్ధంతి

రెబ్బెన: గోలేటి టౌన్‌షిప్‌లోని టీబీజీకేఎస్ కార్యాల యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధం తిని యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పని చేసి తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి జయశంకర్ అని అన్నారు. సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాష్‌రావు, 11మెన్ కమిటీ సభ్యులు మంగీలాల్, మాజీ ఏరియా ఉపాధ్యక్షుడు సదాశివ్, జీఎం కమిటీ సభ్యులు సమ్మయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూర్: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధ వారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పను లకు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. సిద్దా పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పం చాయతీ భవనానికి భూమిపూజ చేశారు. గ్రామ పం చాయతీ భవనం కోసం స్థలం ఇచ్చిన దాతలు చౌదరి మల్లుమేర, కొట్రంగి లింగయ్యలను ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు. లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షల విలువ గల మూడు ఎల్‌ఈడీ టీవీలను, పాపన్నపేట పాఠశాలలో మూడు ఎల్ ఈడీ టీవీలను ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సూర్ల శంకర్ ఇద్దరి కూతుళ్లకు ఒక్కొక్కరి రూ. లక్ష చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు అందజేశారు. ఎల్కాపెల్లి, గబ్బాయి గ్రామాల్లో మన ఊరు మన బడి కార్యక్ర మంలో భాగంగా నిర్మించిన పాఠశాలలను ప్రారం భించారు. తలాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. జిల్లా రైతుబంధు సమితి అధ్య క్షుడు జగ్గా గౌడ్, జెడ్పీటీసీ పుష్పలత, మండల కోఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకన్న, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సకారాం, బీఆర్‌ఎస్ పార్టీ మండల యూత్ అధ్య క్షుడు నరేందర్ గౌడ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


తలాయిలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ
చింతలమానెపల్లి: మండలంలోని రవీంద్రనగర్2 గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంద న్నారు. పంచాయతీ భవనం నిర్మాణానికి ఎన్‌ఆర్ ఈజీఎస్ ద్వారా రూ. 20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, వైస్‌ఎంపీపీ మనోజిత్ మండల్, సర్పంచ్ సుశీల్ మండల్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

డీలర్లు నిబంధనలు పాటించాలి

కౌటాల: ఫర్టిలైజర్ షాపుల డీలర్లు ప్రభుత్వ నిబంధ నలు పాటించాలని మండల వ్యవసాయాధికారి పాలకుర్తి రాజేశ్ అన్నారు. బుధవారం మండల కేం ద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విత్తనాల నమూనాలు సేకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్త నాలు, ఎరువులు, మందుల అమ్మకాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. ఎరువు లు, విత్తనాల ధరల వివరాలను ధరల పట్టికలో నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, గడువు ముగిసిన ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే రైతులకు రశీదులు అందించాలన్నారు. రైతులు సైతం విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయన వెం ట డీలర్లు ఉన్నారు.


ఫర్టిలైజర్ షాపు తనిఖీ చేస్తున్న ఏవో రాజేశ్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు


కేస్లాపూర్ హనుమాన్ మందిర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

ఆసిఫాబాద్‌రూరల్/ఆసిఫాబాద్: తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేం ద్రంతోపాటు మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో భక్తులు పూజలు చేశారు. ఎంపీపీ మల్లికార్జున్ చిర్రకుంట గ్రామంలోని శివాలయంలో అర్చకులు ధనంజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఆసిఫాబాద్: బార్ అసోసియేషన్ కార్యాలయంలో..


ఆసిఫాబాద్: శిశుమందిర్‌లో..


చింతలమానెపల్లి: డబ్బా గ్రామంలో యోగా చేస్తున్న ఉపాధి కూలీలు


దహెగాం: గెర్రెలో యోగాసనాలు వేస్తున్న ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్

ఘనంగా యోగా దినోత్సవం

జిల్లావ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో విద్యార్థులు, ఉద్యోగులు, నాయకులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగాసనాల వల్ల కలిగే లాభాలను యోగా గురువులు వివరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీ ఎం మైదానంలో పతాంజలి యోగా సమితి, పటేల్ గార్డెన్‌లో భారత్ స్వాభిమాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు బోనగిరి సతీశ్‌బాబు ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. పలు గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలు పని ప్రదేశంలో యోగా చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరీష్‌బాబు, సత్యనారాయణ, భారత్ స్వాభిమాన్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రగౌడ్, యోగా గురువు వినోద్ తదితరులు పాల్గొన్నారు.


కౌటాల: భాలేపల్లిలో..


కాగజ్‌నగర్‌టౌన్: కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు


కెరమెరిలో..


సిర్పూర్(టి): యోగా చేస్తున్న సిబ్బంది


కౌటాల: శివలింగపూర్‌లో..

ఆరె కులస్తులకు రూ.లక్ష సాయమందించాలి

ఆసిఫాబాద్‌రూరల్: ఆరె కులస్తులకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం అందించాలని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులకు అందిస్తున్న జాబితాలో ఆరె కులం లేక పోవడం బాధకరమన్నారు. ఆరె కులస్తులు వ్యవ సాయ కూలీలుగా దుర్భర జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు వాసు పటేల్, జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కాజీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష్, అశోక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

'గిరి వికాస్' కొనసాగించాలి

కెరమెరి: గిరి వికాస్ పథకాన్ని కొనసాగిం చాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లా డారు. జిల్లాలో అనేకమంది గిరిజన రైతులు పోడు వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నారన్నారు. గిరి వికాస్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనార్‌పల్లి సర్పంచ్ శేశారావు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న రూప్‌లాల్ రాథోడ్